# "బ్రతుకు భయం"

—ఎన్. ఆర్. శేషుబాబు

'పోస్ట్' అన్న కేకవిని చూస్తున్న పేపరవతల పెట్టి బయటకొచ్చింది రాజమ్మ. వుత్తరం అందుకొని టేబుల్ మీదుంచి మళ్ళీ పేపరుతీసుకుంది. రాజమ్మకురోజూ చేసేపనుల్లో పేపరుచూడటం ఒకటి సినిమా ప్రకటనలు తప్ప మరేదీ చూడదు. చూసినా చదివేటంత చదువు లేదు. ఏదో అక్షరాలు గుర్తు పడుతుంది వాటినిగుణించుకుంటు చదవాలంటే ఆమెకుమహా చిరాకు. అందుకే అసలు మిగిలిన విషయాల జోలికిపోదు. చిన్నప్పుడు బడిలో క్లాసుపిల్లలందరికంటే బాగా నే చదివేది. ఒక రోజు పాఠం సరిగా చదవలేదని పంతులు ఈతబెత్తంతో కొట్టాడని అసలు బడికి పోవటమే మానేసింది.

రాజమ్మ పేపరు చూడటం ముగించేసరికి నీళ్ళొచ్చాయి పంపు తిప్పి. రూంలోవున్న నాలుగు బకెట్స్, కూజాతో నీళ్ళు పట్టింది. చీపురు తీసుకొని గది శుభ్రంగా వూడ్చి, మూలనున్న చెత్త తీసుకొని బయట పారేసి వచ్చింది. మధ్యాహ్నానికి టిఫన్ తయారుచేసింది. ఇంతలో మధువచ్చాడు. వస్తూనే పంరాజమ్మా లెటర్సేమైనావచ్చాయా అడిగాడు.

లేదుబాబూ అంటు బట్టలు తకటానికి పంపు దగ్గరకెళ్ళింది.

బట్టలు మార్చుకొని అద్దం ముందు నిలబడి తన ఉంగరాల జుత్తును ఇంకా రింగులు చుట్టుకుంటు అలాగే నిలబడిపోయాడు. బట్టలు తకటం పూర్తయిన రాజమ్మ వెళ్ళబోతుండగా, మధు టిఫిన్ చేశావా అడిగాడు.

చేశాను— మరి నేపోతున్నా బాబూ రాజమ్మ వెళ్ళిపోయిందిఆమె వెళ్ళిన ఐదునిముషాలవరకు అలాగే అద్దంముందు నిలబడి క్రాపు అందంగా సరిదిద్దుకొని, కులాసాగ ఈల పాట పాడుకుంటు ఎదురుగ టేబుల్ మీదున్న పుస్తకం తీసుకున్నాడు. జ్ఞానోదయం నవల ఫరవ లేదు కాలక్షేపమౌతుందనుకుంటు, కుర్చీలోకూర్చొని చదవటం మొదలుపెట్టాడు

బలవంతపు పెళ్ళి చేసుకొన్న సుమతి, రాజుతో కలిసి కాపురం చేయలేకపోతున్నది. రోజొక గండంగా గడుపుతున్నది సుమతి తన బావ రాఘవరావును ప్రేమించింది ఇద్దరూ పెళ్ళి చేసుకోవాలనుకున్నారు. రాఘవరావు వాళ్ళనాన్న పట్టుదలకు ఎదురుతిరగలేక సుమతిని దూరంచేసికున్నాడు. సుమతిరాజును చేసుకుందే గానీ, మనసు మార్చుకొని తృప్తిపడలేక, ప్రేమించిన బావతో సంబంధ మేర్పరచుకుంది-

నవల చదువుతున్న మధు గతంలోకి పోయాడు— తను చదువుతున్న నవలకు, తన కేదో సంబంధమున్నట్లు, ఆ పరిస్థితులు తనకు బాగా వర్తిస్తున్నట్లు ఫీలవుతున్నాడు. ఆలోచనా తరంగాల్లో వున్న మధు......

కాలేజీ అకస్మాత్తుగా మూశారు. అనవసరంగా ఇక్కడ వుండి రాజమ్మచేసే వంటలు బలవంతంగా తింటూ, విజయనగర వీధులు సర్వే చేయటానికి మనస్కరించక, బందరులో వుంటున్న పిన్నిగారింటి కెళ్ళాడు మధు బందరులోనే తన బాల్యమిత్రుడు రఘురామం వాళ్ళుంటున్నా రిప్పుడు ఇదివరకైతే తన వూళ్ళోనే వుండేవాళ్ళు- రఘురామానికి అకస్మాత్తుగా, ఆస్తి కలిసిరావటంతో నేరుగా ఆసి కొ నొచ్చిన చోటే కాపురం కూడ పెట్టాడు- రెండేళ్ళక్రితమే వాళ్ళ అమ్మగారు చనిపోబోతూ, తన కళ్ళ ముందే, రఘురామాన్ని ఒక ఇంటి వాడిగా చూడాలని అప్పటికప్పుడు పెళ్ళి జరిపించి, ఆమె హాయిగా కళ్ళు మూసింది-

మధు పిన్నిగారు రాజ్యలక్ష్మమ్మ తనకున్న ఆడపిల్లల ప్రేమచాలక, అక్కకొడుకు మధును చేరదీసింది, ఆమెకు మధు అంటే అమితమైన ప్రేమ, రాజ్యలక్ష్మమ్మగారి ఇంటి ఎదురుగా రఘురామం వాళ్ళ ఇల్లు, రఘురామం భార్య జయ ఎప్పుడూ మధు పిన్నిగారింటిదగ్గరే వుంటుంది, మధు అక్కడి కెళ్ళిన దగ్గరనుండీ జయను పరీక్షగా చూడటం గమనించిన రాజ్యలక్ష్మమ్మ అలా చూడటం మంచిదికాదని హెచ్చరించింది, ఆమె మాటనంతగా పట్టించుకోని మధు వీలుచిక్కినప్పుడల్లా ఆమెను చూడటం,కల్పించుకొని మాట్లాటం. కళ్లతో సజ్ఞ

[తరువాయి 19వ పుటలో]

# "బ్రతుకు భయం"

[6వ పుట నుండి]

చేయటంద్వారా ఆమెను ఆకర్షించాడు. జయకూడ వాలుచూపులు చూడటం, గమనించిన మధు మరింత ఆకర్షించటానికి ప్రయత్నంచేశాడు. క్రమంగా జయకూడ మధును చూడటం, మాటలు కలపటం, కలిసి తిరుగుతున్నప్పుడు రాసుకు తిరగటం, కళ్ళతో మాట్లాడటం మొదలు పెటింది అతనంటే ఎక్కడ లేని ఇష్టం చూపించటంవల్ల మధు ఆమెను సులభంగా మార్పగలిగాడు. జయకూడ మధు వాక్చాతుర్యానికి, అతని అందమైన కోలముఖానికి, కోసే రేసినముక్కును చూసి పరవశురాలై పోయింది.

"రఘురామం, మధు చిన్నతనం నుంచీ ఒకే వూళ్ళో పెరగటం తప్ప మరేవిధమైన స్నేహంలేదు. దాన్నే ఆసరగా తీసుకొని, జయనడ్డం పెట్టుకొని, రఘురామంని మంచిగా నమ్మించి, తియ్యని మాటలు చెప్పి స్నేహం మొదలుపెట్టాడు. సహజంగానే అమాయకుడై నరఘురామం మధు మాటల గారడీలో పడి నమ్మాడు. ప్రతిరోజు రఘురామం వంకతోవచ్చి దొంగచూపులతో జయను కవ్వించి, పూర్తిగా లొంగదీసుకున్నాడు."

ఆలోచిస్తున్న మధు గట్టిగా గాలి పీల్చాడు. మధుర స్మృతులు గతాన్ని కళ్ళముందుకులాగి చక్కలిగిలి పెడుతుంటే పరవశుడై చదువుతున్న నవలలో నిమగ్నమై పోయాడు

"అలా చాలారోజులు సుమతి తనబావతో రహస్యంగా కలిసింది. సుమతి తన ప్రవర్తనకు సిగ్గుపడలేదు. తనకు నచ్చిన వ్యక్తితో సంతోషాన్ని పంచుకొంది. తన కిష్టంలేకపోయినా, బలవంతంగా రాజుతో ముడేసినందుకు తన తల్లిదండ్రుల నెన్నోసార్లు తిట్టుకుంది. వాళ్ళమీద పగ తీర్చుకున్నంతా నందం పొందంది తన బావను కలిసినరోజు తన హృదయంలో నిజంగా వెన్నెల వెల్లువెందని భావించింది. ఒంటరిగా వున్నంతవరకే మనిషి ఆలోచించేది ఎదురుగా తనబావ వున్నాడని మరచిపోలేని సుమతికి అతను ఒక దివ్యమూర్తిగా కనిపించాడు. తనకు కావలసిందేమిటో, తనన్నాళ్ళూ అతనినుండి కోరుకున్న దేదో అతనిద్వారా పొందటం న్యాయమనుకుంది అందుకే అతనికి తాను అర్పితమైపోయింది."

మధు ఇంకా నవలను చదవలేకపోతున్నాడు. తన మనస్సంతా హాయిగా కోర్కెలతో నిండిపోయింది జయ కళ్లముందు కనిపించింది. తన వూహాలు ఆమెను చుట్టాయి.

ఆరోజు సరిగ్గా ఏ వారమో మధుకి జ్ఞాపకంలేదు గానీ, తననీ మధురస్మృతుల్లో విహారింపజేస్తున్న ఆ సంఘటన తనకళ్లకు కట్టినట్టుంది రాజ్యలక్ష్మమ్మ పిల్లలు ప్రక్కవూరెళ్లారు. మధును కూడ రమ్మని బలవంతంచేసినా వెళ్లక "మీరు సాయంకాలానికి తిరిగివస్తారుగా, ఇంకా నేనెందుకు" అంటూతప్పించుకున్నాడు. మొండిఘటం చెప్తే వినేరకమా, ఏమన్నానా", నీయిష్టం, అంటూ రాజ్యలక్ష్మమ్మ వెళ్లిపోయింది. గబగబలేచి, స్నానంచేసి, భోజనం చేశాడు మధు. ఆరోజు జయ నెలాగైనా కలవా అనుకుని బయలుదేరాడు. రఘురామం కూడ వూళ్లోలేడని తెలిసి మధు మెల్లగా అటువైపే దారితీశాడు

తలుపు వోరగా వేసివుంది. జయలోపలుంటుందనుకొని మెల్లగా తలుపు నెట్టుకొని లోపలికెళ్లాడు. ఆశ్చర్యం ఎదురుగా జయ అర్ధనగ్నంగా వుంది, అప్పుడే స్నానం చేసివచ్చి బట్టలు మార్చుకుంటుంది ఆమె అవయవాల వొంపు సొంపుల్ని చూస్తూ అలాగే నిలబడిపోయాడు మధు, ఈ హటాత్ పరిణామానికి జయకూడ శిలా ప్రతిమలానిలబడిపోయింది, మెల్లగా అడుగులో అడుగు లేసుకుంటూ సమీపించి ఆమెను తన బాహుబంధనలో ఇరికించాడు

[సశేషం]


## ఇవిటాల్

ఆయుర్వేద రసాయనయోగము
బలమును, రక్త వృద్ధిని కలిగించును
జీర్ణ శక్తిని పెంపొందించును.
220 మి లి. సీసా రు 6-75

ఆయుర్వేదములో రక్తపోటు, గుండెదడ, ధాతునష్టము మొదలగు వాటికి మంచి ఔషధములు గలవు వివరములు తెలిపినవారికి సలహాలు ఇవ్వగలం.

ఇండియన్ మెడిసన్
(సేల్సు) హౌస్
విజయవాడ-2.